

అడల్ట్స్ ఓన్లీ!

చీకటి కాటేసింది

–ఉదయ్ సత్య



గేటు తీసుకుని లోపలికి వస్తున్న, నిపుణుడైన శిల్పి చెక్కిన శిల్పంలా వున్న ఆ యువతిని చూసి పరవశుడయ్యాడు అరుణ్.

చేతిలో బిందెతో వచ్చిన ఆమె నీటికోసం వచ్చింది కాబోలు అనుకున్నాడు. ఆమె రాకను గమనించిన అరుణ్ అక్క భారతి ''రా వైష్ణవీ, రా'' అంది.

కొళాయి వైపు నడిచిన వైష్ణవి, బిందెలో నీరు నింపుకోసాగింది.

చూపులు మరల్చుకోలేని ఆమె అందానికి తన్మయుడయ్యాడు అరుణ్. ఆమె వేసుకొన్న బట్టలు బాగా పాతబడి వున్నాయి. అయినా శుభ్రంగానే వున్నాయి. పూలకొట్టువాడు సగం సగం ఎండిన ఆకుల్లో కట్టిచ్చిన తెల్లని గులాబి గుర్తుకు వచ్చింది అరుణ్‌కి.

బిందె నిండుగా నీరు నింపుకున్న వైష్ణవి, బిందెని తలమీదుంచుకొని బయటకు నడిచింది.

అది ఢిల్లీ నగర శివార్లలో వెలసిన హౌసింగ్ బోర్డు కాలని. అందులో సుమారు వెయ్యి యిళ్ళుండవచ్చు. కాలనీకి ఇరవై కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేయబడిన పారిశ్రామికవాడలోని పరిశ్రమలలో పనిచేసేవారు, ఢిల్లీనగరంలోని ఆఫీసులలో పనిచేసేవారి కాలనీ అది.

అరుణ్ బావ సురేష్, పారిశ్రామిక వాడలోని ఒక పెద్ద కంపెనీకి జనరల్ మేనేజరుగా పనిచేస్తూ అదే కాలనీలో వుంటున్నాడు. అరుణ్ ఇంజనీరింగ్ పూర్తిచేసి హైదరాబాదులోని యంత్ర పరికరాలు తయారుచేసే ప్రభుత్వ రంగసంస్థలో ఇంజనీరుగా పనిచేస్తున్నాడు. అరుణ్ అక్క భారతి రమ్మనమని లెటరు రాయడంతో, అక్కాబావలను చూసి వెళదామని వచ్చాడు.

వైష్ణవిని చూశాక అరుణ్ మనసు మనసులో లేదు. అతని ఆలోచనలు ఆమె చుట్టూ పరిభ్రమించసాగాయి.

''అక్కా, ఎవరే ఇప్పుడొచ్చి నీళ్ళు పట్టుకెళ్ళిన వైష్ణవి'' అన్నాడు అరుణ్.

''వైష్ణవి, కాశ్మీరీల అమ్మాయి, కాలనీకి పావు కిలోమీటరు దూరంలో వుంటారు వాళ్ళు'' అంది భారతి.

''కాశ్మీరీలు ఇక్కడెందుకుంటారు'' అన్నాడు అరుణ్.

''కాశ్మీర్‌లో తీవ్రవాదుల ఆగడాలకు తాళలేక ఇళ్ళు, వాకిళ్ళు అన్నీ వదిలి వచ్చి శరణార్ధులుగా వుంటున్నారు.'' అంది భారతి.

''అంటే వాళ్ళు కాశ్మీరి శరణార్ధులన్నమాట'' అన్నాడు అరుణ్.

''అవును అరుణ్. మన యింటి వెనగ్గా పావుకిలోమీటరు దూరంలో కనిపించే పాతకాలపు భవంతిలోనే వారి నివాసం. మన డాబా ఎక్కి చూస్తే కనిపిస్తుంది, రా చూద్దువుగాని'' అంటూ డాబా పైకి దారితీసింది భారతి.

ఆమెను అనుసరించాడు అరుణ్.

దూరంగా బిందె తలమీదుంచుకుని నడుచుకువెళుతున్న వైష్ణవి కనిపించింది. బిందె భారాన్ని ఆమెకు తప్పించ గలిగితే బాగుండునని మనసులో అనుకున్నాడు అరుణ్.

వైష్ణవి తన నివాసం దగ్గరకి వెళ్ళాక ''అక్కా, అక్కడ వైష్ణవితో పాటు ఎవరెవరుంటారు'' అన్నాడు అరుణ్.

''వైష్ణవి, అమ్మ, అన్న వదినలతో వుంటుంది. ఆమె చిన్నన్నయ్య, నాన్న కాశ్మీర్‌లోనే తీవ్రవాదుల తుపాకి గుళ్ళకి బలయ్యారుట. మిగిలిన వీళ్ళు ప్రాణాలరచేతిలో పెట్టుకొని, కాశ్మీర్ వదిలి వచ్చారు. అలా వచ్చిన పదిహేను కుటుంబాల వాళ్ళు ఆ పాత భవంతిలోనే వుంటున్నారు. అక్కడ వాళ్ళకి తాగటానికి నీరులేక, కాలనీ కొళాయిల్లో పట్టుకొని తీసుకెళతారు'' అంది భారతి.

''మరి వాళ్ళకు ఉపాధి ఎలా అక్కా''

''ప్రభుత్వం అందించే నామమాత్ర సహాయం ఎటూ చాలదు. అందుకని వాళ్ళు పరిశ్రమలలో కార్మికులుగా పనిచేస్తూ కుటుంబాలను పోషిస్తున్నారు. వైష్ణవి అన్నయ్య, బావగారి ఫ్యాక్టరీలోనే కార్మికుడుగా పనిచేస్తున్నాడు.'' అంది భారతి.

''వాళ్ళ ఆస్తులన్నింటిని వదిలి పారిపోయి వచ్చి, గతిలేని బ్రతుకు బ్రతుకుతున్నారంటే వాళ్ళు స్వదేశంలోనే పరదేశీయులన్న మాట'' అన్నాడు అరుణ్.

అంతలో అరుణ్ బావ సురేష్ రావటంతో భారతి, అరుణ్ ఇద్దరూ క్రిందికి దిగారు.

★ ★ ★

''వైష్ణవీ, మనిద్దరం వివాహం చేసుకుందాం. అప్పుడే మన ప్రేమ శాశ్వతం అవుతుంది.''

''మీ యిష్టం అరుణ్''

''వైష్ణవీ, నిన్ను మొదటిసారి చూసినప్పుడే, ఈ అందం నా సొంతం అయితే నా జీవితం పూలపాన్పే అవుతుంది అనుకున్నాను''.

ఆమె సిగ్గుతో తలవంచుకుంది.

ఆమె గడ్డం క్రింద చేయి వుంచి, వంచిన తలని పైకి ఎత్తాడు.

కనురెప్పలు క్రిందికి వాల్చిన వైష్ణవి పెదవులపై ముద్దాడాడు అరుణ్.

తొలిముద్దు పరిచయాన్ని పొందిన యిరువురూ తన్మయులయ్యారు.


చూడమ్మా... మళ్ళీ... మళ్ళీ... చెబుతున్నాను నేనో కుటుంబీకుడ్ని, ముగ్గురు బిడ్డల తండ్రినని! దానికి తోడు నేను రాముడు లాంటి వాడ్నని...
A.V. భ్రమరాఖ్యం జనరల్ మేనేజర్...

A కార్టూన్

తన పెదవులతో ఆమె పెదవులపై ముద్దుడితూ, ఆమె అందాలను తనివితీరా అందుకోవాలన్న కాంక్షతో అతని చేతులు ఆమె పైకి ఎగబాకే ప్రయత్నం చేయసాగాయి.

కానీ స్త్రీకి అంతగా దగ్గరవటం అదే మొదటిసారికావటంతో అతని చేతులు ముందు వెనుకలాడసాగాయి.

ఒడ్డుకి ఎగ్రబ్రాకాలని నిరంతరంగా ప్రయత్నించే అలలాగా అతను ఆమె అందాల కోసం ప్రయత్నిస్తూనే ఉన్నాడు.

అలా ప్రయత్నిస్తున్న అరుణ్ మంచం మీద నుంచి క్రిందపడి మెలకువ రావటంతో, తను ఇప్పటివరకు వైష్ణవి ప్రక్కన విహరించింది కలలోనా అనుకొని క్రింద నుండి లేచాడు.

టైం చూసుకున్నాడు. అయిదయింది.

కల కలిగించిన మత్తు నుండి బయటపడిన అరుణ్ తలుపు తీసుకొని బయటికి వచ్చి, డాబా ఎక్కి పున్నమి వెన్నెలలో దూరం నుండి మసకమసకగా కనిపిస్తున్న వైష్ణవి నివాసం కేసి చూసి, 'తెల్లవారు ఝూమున వచ్చిన కల నిజమయి తీరుతుంది. వైష్ణవీ, నిన్ను నా సొంతం చేసుకుంటాను' అనుకుంటూ మెట్లు దిగి క్రిందికి వచ్చాడు అరుణ్.

ఉదయం తొమ్మిదికల్లా సురేష్ కంపెనీకి బయలుదేరాడు.

బావగారు అటువెళ్ళగానే భారతితో అరుణ్ ''అక్కా, వైష్ణవిపై నీ అభిప్రాయం చెప్పు''అన్నాడు.

''వైష్ణవికేంరా, చాలా మంచిపిల్ల, మంచి గుణవంతురాలు, తీవ్రవాదుల ఆగడాలవల్ల దిగజారిన వారి పరిస్థితి ఎప్పుడు మెరుగుపడుతుందా అని ఎదురు చూస్తున్నాను అరుణ్''అంది.

''అక్కా వైష్ణవిని పెళ్ళి చేసుకుంటానే''అన్నాడు అరుణ్. అతని నిర్ణయానికి ముందుగా ఆశ్చర్యపడిన భారతి, తమ్ముణ్ని అభినందనా పూర్వకంగా చూసింది.

★★★

సాయంత్రం నాలుగవుతుండగా ''అరుణ్ నాకు తెలిసినావిడ దగ్గరికి వెళ్ళివస్తాను, ఇంట్లోనే వుండు'' అంటూ అరుణ్‌కిష్టమయిన గులాబ్‌జామ్ కప్పు చేతి కిస్తూ బయటికి వెళ్ళింది భారతి.

భారతి బయటికి వెళ్ళిన కొద్దిసేపటికే వైష్ణవి నీళ్ళకోసం బిందె తీసుకుని లోపలికి ప్రవేశించింది.

కొళాయి దగ్గరకెళ్ళి నీళ్ళు పట్టుకొంది. బిందె నెత్తిమీద పెట్టుకోవడానికి ఉద్యుక్తురాలవుతుండగా అరుణ్ వైష్ణవి దగ్గరకెళ్ళి'' వైష్ణవిగారూ మీతో మాట్లాడాలనుకుంటున్నాను''అన్నాడు అరుణ్.

తలవంచుకుని నిలుచున్నది వైష్ణవి.

''నా పేరు అరుణ్. భారతికి తమ్ముడినవుతాను. హైదరాబాదులో ఇంజినీరుగా పనిచేస్తున్నాను. మీరిష్టపడితే మిమ్మల్ని వివాహం చేసుకుందామనుకుంటున్నాను.'' అన్నాడు అరుణ్.

దించిన తలని నిదానంగా పైకెత్తుతూ ''అరుణ్‌గారూ, ఇది జరిగేది కాదు'' అంది వైష్ణవి.

''ఎందుకలా అంటున్నారో వివరించగలరా''అన్నాడు అరుణ్.

''మా అంతస్థుకి మీ అంతస్థుకి చాలా తేడావుంది అరుణ్‌గారూ, పూటగడవటమే కష్టంగా వుంది మా పరిస్థితి. అలాంటి స్థితిలో ఉన్న మాతో మీరు వియ్యమందటం బాగుండదు. అంతేగాదు, మన భాషలు వేరు, మన రాష్ట్రాలు వేరు. ఇది జరిగే పనికాదు'' అంది వైష్ణవి.

''వైష్ణవీ, అంతస్థుల గురించి పట్టింపులేదు నాకు. మనం వేర్వేరు భాషలకు, రాష్ట్రాలకు చెందిన వారమైనా మనమంతా భారతీయులం అన్నది మర్చిపోవద్దు.''

''మీతో వాదించలేను అరుణ్‌గారూ, కాని మీరు కోరుకుంటున్నట్లు మన వివాహం అసాధ్యం''అంటూ బిందె తలపై వుంచుకొని బయటకు నడిచింది వైష్ణవి.

★★★

''వైష్ణవీ, అరుణ్ నాకన్ని విషయాలూ చెప్పాడు. వాడికి నువ్వు చాలా నచ్చావు. వాడి మాట కాదనక వాడితో వివాహానికి అంగీకరించు'' అంది భారతి.

''భారతిగారూ, మా పరిస్థితులు తెలుసుగదా, తెలిసే మీరిలా మాట్లాడతారా''

''అన్నీ తెలుసు వైష్ణవీ, స్త్రీ ఘనీభవించిన మంచులా ఉండకూడదు. హిమవత్పర్వతాల మీద హిమం వేసవి సూర్యకిరణాలకు కరిగి, పర్వత నదులను జీవనదులుగా మార్చినట్లు, మనసున్న మగాడు దొరికితే అతని స్పర్శకి కరిగిపోవాలి. మీ వాళ్ళు ఒక్కపైసా ఖర్చు చేయవలసిన పనిలేకుండా మీ పెళ్ళి జరిపించే పూచీ నాది. మాకు కావలసింది నువ్వు. మా తమ్ముడి ప్రేమనంగీకరించు.''

''మీ యిష్టం భారతిగారూ'' అంటూ అక్కడినుండి కదిలింది వైష్ణవి.

తేలిగ్గా వూపిరి పీల్చుకుంది భారతి.

★★★

''బాబూ ఇది మా చెల్లెలి అదృష్టంగా భావిస్తున్నాను. ఈ పెళ్ళికి మాకెట్టి అభ్యంతరం లేదు'' అన్నాడు వైష్ణవి అన్న కైలాస్‌నాథ్.

''చూడు కైలాస్‌నాథ్. అరుణ్ చాలా మంచివాడు. నీ చెల్లెలి గురించి ఏ బెంగ వద్దు, అయితే చిన్న షరతు'' అన్నాడు సురేష్.

''ఏంటదిసార్''అన్నాడు కైలాస్‌నాథ్.

A జోక్స్

సడన్‌గా...

శోభనం గదిలో భార్య చేతిని పట్టుకొని మంచం దగ్గరకు లాక్కెళ్ళాడు పెళ్ళికొడుకు. ఉన్నట్టుండి కరెంటుపోయింది.

''ఉండండి!...స్విచ్ ఆఫ్ చేసి వస్తాను!'' చెప్పింది పెళ్ళికూతురు.

''ఎందుకు?...సడన్‌గా కరెంటు వస్తే సిగ్గా?''

''కాదండీ!...సడన్‌గా చూస్తే మీరు జడుసుకుంటారని''

★★★

ఇదే సీను...

శోభనం నాటి రాత్రి హంసలా వయ్యారంగా నడిచి వస్తున్న భార్యను కౌగలించుకుని నుదుటిమీద ముద్దు పెట్టుకునే సమయంలో టక్కున కరెంటాగిపోయింది.

''ఛీ! మొన్నా అంతే!...ఇదే సీను జరుగుతుండగా కరెంటాగిపోయింది'' నిట్టూర్చుతూ అంది పెళ్ళికూతురు.

''ఆ!?''

-తమ్మిశెట్టి భుజంగరావు (వీరవాసరం)

★★★

‘‘నువ్వు నీ ఉద్యోగం మానెయ్యాలి’’ అన్నాడు సురేష్.

‘‘మా జీవనం ఎలా జరుగుతుంది సార్’’ అన్నాడు కైలాస్‌నాథ్.

‘‘నేను వేరే దారి చూపిస్తా’’ అన్నాడు సురేష్.

‘‘చాలా కృతజ్ఞుడను’’ అంటూ చేతులు జోడించాడు కైలాస్‌నాథ్.

★★★

వైష్ణవి, అరుణ్‌ల వివాహం నిరాడంబరంగా జరగడం, వైష్ణవిని కాపురానికి హైదరాబాద్ తీసుకెళ్ళటం వేగంగా జరిగిపోయాయి.

హైదరాబాద్ వచ్చిన మరునాడే రిసెప్షన్ ఏర్పాటు చేశాడు అరుణ్. తన ఫ్రెండ్స్‌నందరినీ పిలిచాడు. భాష, రాష్ట్ర పరిధుల్ని దాటి ఒక జంటగా మారిన వైష్ణవి, అరుణ్‌లను అందరూ అభినందించారు.

శరణార్థురాలిగా వున్న అమ్మాయిని వివాహమాడిన అరుణ్ ఔదర్యాన్ని అందరూ కొనియాడారు.

వైష్ణవికి ఇది కలా నిజమా అన్నట్లుగా వుంది. ఎంతోకాలం నవ్వటం అంటే ఏమిటో తెలియని జీవితం ఒక్కసారిగా ఆనందసాగరంలో మునిగి తేలుతున్నట్లుగా అనిపించసాగింది వైష్ణవికి.

★★★

హైదరాబాదులోని బిర్లామందిర్ విద్యుద్దీపాల వెలుతురులో మెరిసిపోతోంది. తెల్లటి పాలరాతి కట్టడం మెట్లపై నడుస్తున్నారు అరుణ్, వైష్ణవిలు.

దైవదర్శనం కానించి వచ్చి పూలతోట దగ్గరగా కూర్చున్నారు.

పాలరాతి రంగుతోనూ, మల్లెపూలతోను పోటీపడి మెరుస్తున్న వైష్ణవి చేతిపై ముద్దాడాడు అరుణ్.

‘‘అంత తొందర పనికిరాదు, ఇంటికి వెళ్ళేదాకా ఆగండి’’ అంది వైష్ణవి.

‘‘నిన్ను భార్యగా పొందటం నా అదృష్టం వైష్ణవీ’’ అన్నాడు అరుణ్.

‘‘మీకన్నా నేనే గొప్ప అదృష్టవంతురాలిని అరుణ్‌గారూ’’ అంది వైష్ణవి.

‘‘నీవు నాకు దొరకకపోతే, నీ అంత అందగత్తె నాకు భార్యగా దొరికేదంటావా’’

‘‘అంత అందగత్తెనా నేను’’ అంది వైష్ణవి.

‘‘నీ అందం విషయం నీకు తెలియదులే’’ అని లేచాడు అరుణ్. అతన్ని అనుసరించింది వైష్ణవి.

అరుణ్, వైష్ణవిల వివాహం జరిగి సంవత్సరం అయింది. యిరువురూ అన్యోన్యంగా వుంటూ, ఆనందసాగరంలో మునిగి తేలసాగారు.

★★★

‘‘వైష్ణవీ ఈరోజు డ్యూటీకెళ్ళటం లేదు’’ అన్నాడు అరుణ్.

‘‘దేనికని’’ అంది వైష్ణవి.

‘‘నగరంలో అల్లర్లుగా వున్నాయి, కర్ఫ్యూ విధించారు. ఎవరూ యిళ్ళలోంచి బయటికి కదలకూడదు’’

‘‘అల్లర్లకి కారణం ఏంటండి’’ అంది వైష్ణవి.

‘‘బలమైన కారణం అంటూ ఏమీ ఉండదు వైష్ణవీ. హైదరాబాదుకి చెందని వాళ్ళెవరో వచ్చి చిచ్చుపెట్టి పోతారు. అది అలా వ్యాపించి పెద్దదవుతుంది’’

‘‘హైదరాబాదుకి చెందని వాళ్ళంటే ఎవరైవుంటారు’’

‘‘వేరే జిల్లాల వారు కావచ్చు. లేదా పొరుగుదేశం వారైనా కావచ్చునంటున్నారు పోలీసులు’’

‘‘గొడవలు రేపినందువల్ల వాళ్ళకి వచ్చే ప్రయోజనం ఏంటండీ’’ అంది వైష్ణవి.

‘‘ఇక్కడ వున్న ముఖ్యమంత్రుల్ని ఇరకాటంలో పడెయ్యటానికన్నా కావచ్చు, లేదా సమాజంలో అశాంతిని రగల్చటమే ధ్యేయంగా పెట్టుకున్నవారి తృప్తికోసమైనా కావచ్చు’’ అన్నాడు అరుణ్.

‘‘అయితే మీకీ రోజు విశ్రాంతి అన్నమాట’’ అంది వైష్ణవి.

తన పెదవులతో ఆమె పెదవులపై ముద్దుడితూ, ఆమె అందాలను తనివితీరా అందుకోవాలన్న కాంక్షతో అతని చేతులు ఆమె పైకి ఎగబాకే ప్రయత్నం చేయసాగాయి. కానీ స్త్రీకి అంతగా దగ్గరవటం అదే మొదటి సారికావటంతో అతని చేతులు ముందు వెనుకలాడసాగాయి. ఒడ్డుకి ఎగబ్రాకాలని నిరంతరంగా ప్రయత్నించే అలలాగా అతను ఆమె అందాల కోసం ప్రయత్నిస్తూనే ఉన్నాడు.

‘‘కాదు, వైష్ణవీ మనిద్దరికీ ఫుల్ బిజీ’’ అంటూ వైష్ణవిని తన దగ్గరగా లాక్కున్నాడు అరుణ్.

★★★

మర్నాడు అల్లర్లు తగ్గుముఖం పట్టాయి. కీలకమయిన ప్రాంతాల్లో కర్ఫ్యూ వుంచి మిగిలిన ప్రాంతాల్లో కర్ఫ్యూ ఎత్తివేశారు.

అరుణ్ హుషారుగా డ్యూటీకి బయలుదేరాడు.

ఇంటి నుండి బయటకు వెళ్ళబోతూ ‘‘వైష్ణవీ....వైష్ణవీ’’ అంటూ ఆదుర్దాగా పిలిచాడు.

‘‘ఏమైందండీ’’ అంటూ కంగారుగా అరుణ్ దగ్గరికి వచ్చింది వైష్ణవి.

దగ్గరగా వచ్చిన వైష్ణవిని గట్టిగా పట్టుకుని ఆమె పెదాల మీద ముద్దుపెట్టి వదిలి నవ్వుతూ ‘‘తెలిసిందా ఎందుకు కేకేశానో’’ అంటూ చిలిపి చూపు విసిరి బయటికి నడిచాడు అరుణ్.

★★★

సాయంత్రం అవుతోంది. చలికాలం కావటంతో చలికి భయపడిన సూర్యుడు, లోకాన్ని చీకట్లకొదిలేసి ఎప్పుడు పడమటి కొండల్లోకెళ్ళి దాక్కుందామా అని తొందరపడుతున్నాడు.

డ్యూటీనుండి బయటపడిన అరుణ్ స్కూటర్‌పై ఇంటిదారి పట్టాడు.

కంపెనీ నుండి అయిదు కిలోమీటర్లు ప్రయాణించాక ట్రాఫిక్ అంతా ఆగిపోయివుంది. కనుచూపు మేర అన్నీ వాహనాలే. వాహనాల సముద్రంలా వుందది.

సముద్రం అలలతో ఘోషించినట్లు వాహనాలు మమ్మల్ని పోనివ్వండంటూ తమ హారన్లతో ఘోషిస్తున్నాయి. కదలటానికి వీల్లేదంటూ పోలీసులు అడ్డంగా వున్నారు.

స్కూటర్ ఆపిన అరుణ్ అటు పక్కగా వున్న బడ్డీ కొట్టతన్ని అడిగాడు, పోలీసుల హడావుడికి కారణం ఏంటని.

‘‘ఏదో సిటీ బస్సులో ఆర్ డి ఎక్స్ బాంబుందని ఫోన్ వచ్చిందట బాబూ, అందుకని పోలీసులు బస్సులన్నీ ఆపి ప్రతి బస్సుని చెక్ చేసిగాని వదలట్లేదు’’ అన్నాడతను.

విషయం అర్థమయిన అరుణ్, ట్రాఫిక్ క్లియర్ అయ్యేపాటికి కనీసం అరగంట పైనే పట్టవచ్చుననుకుంటూ, చేసేది లేక స్కూటర్ స్టాండ్ వేసి దానిపై కూర్చుండిపోయాడు.

లోకాన్ని ఆక్రమించుకొనే ప్రయత్నాలు ప్రారంభించింది చీకటి.

ద్వేషాన్నంతా మూటగట్టి తయారుచేసిన బాంబు ఏ బస్సులో వుందో తెలియదు. అసలు ఏ బస్సులోనైనా బాంబుందో లేదో తెలియదు. ఏమీ లేకుండానే బాంబుందని ఫోన్ చేసి అల్లరిపెట్టే ఆకతాయిలు ఎక్కువయ్యారీ మధ్య, అనుకుంటూ కూర్చున్నాడు అరుణ్.

సముద్రం నిరంతరంగా ఒడ్డు నెక్కాలని ప్రయత్నిస్తూనే వుంటుంది. ఆ ప్రయత్నం ఫలింప నివ్వని ఒడ్డుపై ద్వేషాన్ని రగుల్చుకొని, పెంచి పోషించుకున్న ద్వేషాన్ని ఉప్పెనగా మార్చుకొని ఒడ్డుపై బడి అమాయక ప్రాణాలను బలిగొన్నట్లు, ద్వేషాన్ని కూర్చి తయారుచేసిన బాంబు అరుణ్‌కి దగ్గరగా వున్న బస్సులోనే పేలింది.

బాంబు పేలిన శబ్దం మాత్రమే వినగలిగాడు అరుణ్. ఆ తర్వాత ఏం జరిగిందీ అతనికి తెలియదు.

బస్సు శిధిలాలను నలు చెరగులా విసిరి వేసి, ద్వేషాన్ని వెళ్ళగక్కింది బాంబు.

శిధిలాలు తగిలి, వాటి తాకిడికి నేలకొరిగారు అమాయకులు.

‘‘వైష్ణవీ నీ కష్టాలు చూడలేక, నిన్ను నా తమ్ముడికిచ్చి పెళ్ళి చేయాలనే వాడికి ఉత్తరం రాసి రప్పించి మీ యిద్దరి వివాహం జరిపించాను. నీ సమస్యను తీర్చగలిగాననే అనుకున్నాను వైష్ణవీ. కాని ఇప్పుడు నీకున్న సమస్యకు నా వద్ద పరిష్కారం లేదు వైష్ణవి. ఇతరదేశపు ఆయుధాలే మీ గూడును కూలగొడితే మీరు గూడు వదిలి వచ్చేశారు. అవే ఆయుధాలు నీ మాంగల్యాన్ని నేల రాశాయి వైష్ణవి. మన కుటుంబాలకు జరిగిన అన్యాయం, భవిష్యత్తులో మరే కుటుంబానికి జరగకూడదని ఆశించటం కన్నా మనం చేయగలిగింది ఏమీ లేదమ్మా వైష్ణవీ’’ అంటూ వైష్ణవి చేతులు పట్టుకుని రోదించసాగింది భారతి. ★